# మరో కురుక్షేత్రం

MAROKURUKSHETRAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

సంపుటి : 1 సంచిక : 201 హైదరాబాద్ 16-08-2025 శనివారం ఎడిటర్ : డా॥ షేక్ ఇస్లాముద్దిన్ పేజీలు : 4 వెల : రూ.3/-

VOLUME NO.1 ISSUE NO. 201 HYDERABAD 16.08.2025 SATURDAY EDITOR : Dr. SHAIK ISLAMUDDIN PAGES. 4 RATE. RS.3.00.


## రాజ్‌భవన్‌లో హాజరైన రేవంత్ రెడ్డి, మంత్రులు



**మరో కురుక్షేత్రం, హైదరాబాద్:**

తెలంగాణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆ సందర్భంగా రాజ్‌భవన్ లో నిర్వహించిన 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆతిథ్యం వహించారు. ఆయన ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన తేనీటి విందు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. మంత్రులు, శాసన సభ్యులు, వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. వచ్చిన అతిథులను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తానొక మనసైన ఆతిథ్యంతో స్వాగతించారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు.

రాజకీయ నాయకులతో పాటు సాహిత్యం, కళలు, విద్య, సేవా రంగానికి చెందినవారూ ఈ విందుకు ఆహ్వానించబడ్డారు. ఇది ఒక సామూహిక స్నేహమైపైన వేదికగా మారింది. ఈ కార్యక్రమం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా జరిగింది. పింక్ చందనంతో అలంకరించిన వేదిక, సాంప్రదాయ భోజనాలతో అచ్చతెలంగాణ ఆతిథ్యాన్ని చాటింది. వేదిక మొత్తం ఉల్లాసంగా, సాంప్రదాయబద్ధంగా మెరిసింది. స్వాతంత్ర్య దినోత్సవ నేపథ్యంలో రాజకీయ విభేదాలకు అతీతంగా అందరూ ఒకటిగా కనిపించారు.

**రాజకీయ నాయకుల మధ్య హృదయపూర్వక సంభాషణలు**

సామాన్యంగా సమావేశాల్లో చూడలేని నేతలు ఇక్కడ ముచ్చటిస్తూ, స్నేహంగా గడిపారు. ఇది రాజకీయాల్లో ఒక సానుకూల సంకేతంగా మారింది. ఇలాంటి సందర్భాలు రాష్ట్రంలో సామరస్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయి. పాఠశాలలు, కళాకారులు, సైనికులకు గౌరవం ఇస్తూ ఇది ఒక మార్గదర్శిగా నిలిచింది. ఈ 'ఎట్ హోమ్' వేడుకతో స్వాతంత్ర్య దినోత్సవం మధుర ముగింపు పొందింది. గవర్నర్ తీసుకున్న ఈ చొరవ, ప్రజాప్రతినిధుల హాజరుతో స్వాతంత్ర్యానికి అర్థవంతమైన అర్పణగా నిలిచింది.

## తెలంగాణ గొప్పతనం ఏమిటో వెల్లడించిన రేవంత్ రెడ్డి

**మరో కురుక్షేత్రం, హైదరాబాద్:**

దేశ 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గోల్కొండ రాణిమహల్ లాన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. గౌరవ వందనం స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, సమ్మాన్ గార్డ్స్ కవాతు అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రానికి ఉన్న ఆర్థిక భారాన్ని అధిగమించి ప్రపంచ వేదికపై తెలంగాణను నెంబర్ వన్‌గా నిలబెట్టే వరకు విశ్రమించబోమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మనసుంటే మార్గం ఉంటుందన్న సూక్తిని బలంగా విశ్వసిస్తానని, సంకల్పం ఉందని అన్నారు. ఆర్థిక భారం ఉన్నప్పటికీ శూన్యం నుంచి ఉన్నత శిఖరానికి రాష్ట్రాన్ని తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలతో పాటు తెలంగాణ సమగ్రాభివృద్ధికి భవిష్యత్తు ప్రణాళికను రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలన్న లక్ష్య సాధన కోసం పనిచేద్దాం.

అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. ప్రజలు, ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షలు, ఆశయాలకు



అనుగుణంగా విధాన నిర్ణయాలు తీసుకున్నాం. రైతులు, మహిళలు, యువత భవితకు పెద్దపీట వేశాం. సామాజిక తెలంగాణ ఆవిష్కరణకు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. కుల గణనతో బలహీన వర్గాల వందేళ్ల కలను నిజం చేశాం. ఎస్సీ వర్గీకరణతో దశాబ్దాల నిరీక్షణకు తెరదించాం. అభివృద్ధి, సంక్షేమం అన్న ద్విముఖ విధానంతో ప్రభుత్వం పాలన సాగిస్తోంది. అందరినీ కలుపుకొని అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని ప్రజా ప్రభుత్వం ఎంచుకుంది. పరిపాలనలో పారదర్శకత, అభివృద్ధిలో ఆధునికత, సంక్షేమంలో సరికొత్త చరిత్రను రాస్తూ 20 నెలల కాలంలో రాష్ట్రాన్ని దేశానికి రోల్ మాడల్‌గా నిలబెట్టాం.

## ఫామ్‌హౌస్‌లో గుట్టుగా డ్రగ్స్ పార్టీ



**మరో కురుక్షేత్రం, హైదరాబాద్:**

హైదరాబాద్ నగర శివారులోని ఓ ఫామ్‌హౌస్ .. ఆ ప్రాంగణంలో చాలా కార్లు ఆగి ఉన్నాయి.. వాళ్ల చూడటానికి ఇక్కడి వాళ్లు అస్సలే కాదు.. ఫుల్ సౌండ్.. డ్యాన్సులు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. కట్ చేస్తే.. పోలీసులు ఎంట్రీ ఇచ్చారు.. ఇంకేముంది.. వాళ్ల అసలు బండారం బయటపడింది.. ఫామ్‌హౌస్ లో గుట్టుచప్పుడు కాకుండా లిక్కర్, డ్రగ్స్ పార్టీ జరుపుకుంటూ 51 మంది ఆఫ్రికన్లు పట్టుబడటం సంచలనంగా మారింది. వీరిలో 37 మంది మహిళలు ఉన్నారు. వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారంలోని %ఖాఖవీ% ఫామ్‌హౌస్‌లో ఆఫ్రికన్ దేశస్తులు పార్టీ ఏర్పాటు చేసుకున్నారు.

ఈ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్, లిక్కర్ పార్టీ జరుగుతోందని ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు నార్కోటిక్ బ్యూరో అధికారులతో కలిసి ఫామ్‌హౌస్‌పై దాడులు నిర్వహించారు. దీనిలో 51 మందికిపైగా ఆఫ్రికా దేశస్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. %ూాు%, పోలీసులు ఫామ్‌హౌస్‌లో తనిఖీలు చేపట్టగా.. సంచలన విషయాలు వెలుగుచూశాయి.

**ముగ్గురికి పాజిటివ్ నిర్ధారణ**

ఈ పార్టీలో పాల్గొన్న మొత్తం 51 మంది ఆఫ్రికన్లను అదపులోకి తీసుకున్నారు. అయితే, అందరికీ డగ్స్ పరీక్షలు నిర్వహించగా.. అందులో ముగ్గురికి పాజిటివ్ నిర్ధారణ అయింది.. అనంతరం ఇమ్మిగ్రేషన్ అధికారులకు సమాచారం అందించారు.. వారు కూడా అక్కడకు చేరుకుని వారి వీసాలను పరిశీలిస్తున్నారు. విదేశీయులు



పార్టీకి పర్మీషన్ తీసుకున్నారా.. లేదా..? విదేశీ మద్యం, డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయనే విషయాలపై పోలీసులు ఫోకస్ పెట్టారు. దాదాపు 100 మంది పోలీసు బందోబస్తుతో బాకారం ఎస్కేఎం ఫామ్‌హౌస్‌లో సోదాలు కొనసాగుతున్నాయి.

**పిల్లలపై మద్యం మరియు మాదకద్రవ్యాల ప్రభావాలు ఏమిటి?**

సాధ్యమయ్యే ప్రభావాలలో ఇవి ఉన్నాయి: బలహీనమైన అభిజ్ఞా అభివృద్ధి , ఉదాహరణకు తగ్గిన ప్రేరణ నియంత్రణ. అభ్యాసం మరియు జ్ఞాపకశక్తి సమస్యలు వంటి నిరోధిత కార్యనిర్వాహక పనితీరు నైపుణ్యాలు.

**మాదక ద్రవ్యాలను ఎలా అరికట్టాలి?**

మాదకద్రవ్యాల దుర్వినియోగానికి గురైన బాధితులకు సరైన పునరావాసం కల్పించే సామాజిక పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయాలి మరియు డ్రగ్స్ సరఫరా చేయడం వెనుక ఉన్నవారిని సామాజికంగా బహిష్కరించాలి. తమ పిల్లలతో ఎలా వ్యవహరించాలో మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగం నుండి వారిని దూరంగా ఉంచాలనే దానిపై తల్లిదండ్రులకు కూడా సలహా ఇవ్వాలి.

## నేటి నుంచి అందుబాటులోకి ఫాస్టాగ్ వార్షిక పాస్




**నేటి నుంచి అందుబాటులోకి ఫాస్టాగ్ వార్షిక పాస్**

ఫాస్టాగ్ వార్షిక పాస్ నేటి(ఆగస్టు 15) నుంచి అందుబాటులోకి రానుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రం ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను విడుదల చేస్తుంది. ఈ పాస్ ద్వారా హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ఒక ఏడాది లేదా 200 ట్రిప్పుల వరకు టోల్ ఫ్రీ ప్రయాణం చేయవచ్చు. ఈ పాస్ ధర రూ.3,000గా నిర్ణయించారు. వార్షిక పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది.

## ఆస్ట్రేలియాలో స్వాతంత్ర్య వేడుకలు.. ఖలిస్థానీయులు.. భారతీయుల మధ్య గొడవ

స్వాతంత్య దినోత్సవం సందర్భంగా దేశంలో ఘనంగా వేడుకలు జరుగుతున్నాయి. అలాగే విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు. అయితే ఆస్ట్రేలియాలో మాత్రం ఊహించని ఘటన చోటుచేసుకుంది. మెల్‌బోర్న్‌లోని కాన్సులేట్ కార్యాలయంలో స్వాతంత్య దినోత్సవ వేడుకల నిర్వహణలో ఖలిస్థానీయులు రెచ్చిపోయారు. ఈ కార్యక్రమానికి అడ్డొచ్చి గందరగోళం సృష్టించారు. ఇక వివరాల్లోకి వెళ్తే.. కాన్సులేట్ కార్యాయంలో జాతీయ జెండాను ఎగురవేసేందుకు భారతీయులు అక్కడికి వచ్చారు. దేశభక్తి గీతాలు పాడుతుండగా కొందరు ఖలిస్థానీలు అక్కడికి వచ్చారు. ఖలిస్థానీ జెండాలు ఊపుతూ నినాదాలు చేశారు. దీంతో అక్కడ భారతీయులు, ఖలిస్థానీ మద్దతుదారుల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఒకరినొకరు తిట్టుకున్నారు. చివరికి పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఖలిస్థానీ మద్దతుదారులపై నెటిజన్లు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. స్వాతంత్య దినోత్సం రోజున ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు ఇటీవల మెల్‌బోర్న్‌లోని ఓ హిందూ గుడిపై కూడా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు విద్వేషపూరిత వ్యాఖ్యలు రాశారు. ఆ గుడి గోడలపై హిట్లర్ చిత్రాన్ని పెట్టారు. దానిపై 'గో హోమ్ బ్రౌన్' రాశారు. మరో విషయం ఏంటంటే అంతకుముందు సిడ్నీలో ఓ భారతీయ విద్యార్థిపై కూడా కొందరు ఖలిస్థానీ మద్దతుదారులు ఇనుపరాడ్లతో దాడి చేశారు. అలాగే జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు.

## ఘనంగా మరో కురుక్షేత్రం న్యూస్ నెట్వర్క్ ఆఫీసు ప్రాంగణంలో 79వ స్వాతంత్ర వేడుకలు



హైదరాబాద్‌లో పంద్రాగస్టు వేడుకలు: ఇవాళ మరో కురుక్షేత్రం న్యూస్ నెట్వర్క్ ఆఫీసు ప్రాంగణంలో 79వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆఫీసు సిబ్బందితో పాటు , పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మరో కురుక్షేత్రం న్యూస్ ఛానెల్ సిఇఓ( సీఈఓ )ఖలీల్ అహ్మద్ గారి అధక్షతన జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఉద్యమకారులు , తెలంగాణ ఇస్లాం గారు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకలకు 138 లీగల్ సర్వీస్ డైరెక్టర్ , తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ డాఎం మహమ్మద్ సహేరా భాను గారు కూడా హాజరయ్యి వారి విలువైన సందేశాన్ని దేశ ప్రజలకు అందజేశారు.

మహాత్మా గాంధీ , అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు సమర్పించిన అనంతరం , తెలంగాణ ఇస్లాం గారు మాట్లాడుతూ ఈ దేశ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కాపాడే విషయంలో మనందరి బాధ్యత ఉందని , దేశ అభివృద్ధిలో మనందరం భాగస్వామ్యం కావాలని. ఇటు తెలుగు రాష్ట్రాల ప్రజలకు అటు దేశ యువతకి కీలక సందేశం ఇచ్చారు. చివరగా జాతీయ గీతం ఆలపించి తమ దేశ భక్తిని చాటారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం:**

యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ ( డి ఆర్ డి ఏ) లో పనిచేస్తున్న ఏపీఎం ఆనంద్ కి ఉత్తమ ఏపీఎం అవార్డు రావడం జరిగింది. జిల్లా కేంద్రం లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వేడుకల్లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, కలెక్టర్ హన్మంతు, డి ఆర్ డి వో, అడిషనల్ డి ఆర్ డి వో గార్ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఎంపిక చేసిన అధికారులకి ధన్యవాదములు తెలిపారు. ఇక నుండి మరింత బాధ్యతగా పని చేస్తాను అని అన్నారు. ఉత్తమ ఏపీఎం అవార్డు పొందిన ఆనంద్ ను పలువురు ప్రశంసించారు.

## గద్వాల్ అనుకుని గజ్వేల్ కి తప్పిపోయి వచ్చిన వ్యక్తిని చేరదీసి వారి బంధువులను పిలిపించి అప్పగించిన గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్



గజ్వేల్ : చిన్న నాగప్ప వయస్సు 70 సంవత్సరములు, గ్రామం రాయలపాడు, మండలం దారుర్, జిల్లా జోగులాంబ మూడు రోజుల క్రితం తన కొడుకుతో కలిసి కాచిగూడ రైల్వే స్టేషన్ కు వచ్చి తన కొడుకు పేపర్లు మరిచిపోయినానని మళ్లీ వస్తానని వారి గ్రామానికి వెళ్లేటప్పుడు ఇక్కడే రైల్వేస్టేషన్లో ఉండమని చెప్పినాడు,

నాగప్ప కొడుకు రావడం లేట్ అవుతుందని రైల్వే స్టేషన్ లో గద్వాల్ వెళ్లడానికి ఎలా వెళ్లాలని అడగగా అది విన్న అక్కడ వారు గజ్వేల్ అనుకుని బస్సు ఎక్కించినారు, గజ్వేల్ బస్టాండ్ లో దిగిన తర్వాత ఏమీ అర్థం కాక అటూ ఇటూ తిరుగుతూ ఉండగా విధినిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ జగన్మోహన్ రెడ్డి, కానిస్టేబుల్ సంతోష్, పెద్ద మనిషి దగ్గరికి వెళ్లి వివరాలు కనుక్కొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి ఆహారపానీయాలు అందజేసి వారి కొడుకు మరియు బంధువులకు ఫోన్ చేయగా వారు ఈరోజు రాగానే పూర్తి విచారణ జరిపి నాగప్పను అప్పగించడం జరిగిందని గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

తన తండ్రిని చేరదీసి క్షేమంగా అప్పగించిన గజ్వేల్ పోలీసులకు నాగప్ప కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యా బాబోయ్... ఇలా తయారయ్యారు ఏంది రాములా.....

**మరో విషాదకరమైన వార్త....**
**మగాడు గుండె రాయి చేసుకొని చదవగల పిడుగులాంటి వార్త....**
**ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య.. అసలు మర్డర్ స్కెచ్ ఎలా వేసిందో తెలుసా....**
**వామ్మో వాయ్యో....ఏంది ఈ ఘోరలు!**
**ప్రియుడి మోజులో మాంగళ్య బంధం అడ్డుగా ఉందన్న కారణంగా ఓ భార్య.. మర్డర్ స్కెచ్ వేసింది. ప్రియుడితో కలిసి భర్తను చంపేసి చేతులు దులిపేసుకుంది. కానీ చేసిన పాపం వెంటాడటంతో ప్రియుడితోపాటు కటకటాల పాలైంది.**




శ్రీకాకుళం పాతపట్నంలోని మొండిగొల్లవీధికి చెందిన నల్లి రాజు (34)కు ఎనిమిదేళ్ల కిందట మౌనిక అనే యువతితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు అబ్బాయిలు సంతానం. అయితే మౌనికకు స్థానికంగా ఉండే గుండు ఉదయ్ కుమార్‌తో ఇటీవల వివాహేతర సంబంధం ఏర్పడింది. అటు ఉదయ్‌కుమార్‌కు కూడా అప్పటికే వివాహం జరిగింది. వీరి వ్యవహారం మోనిక భర్తకు తెలియడంతో తీరు మార్చుకోవాలని భార్యను పలుమార్లు మందలించాడు. అయితే మౌనికలో మార్పురాకపోగా ప్రియుడితో కలిసి భర్త అడ్డు తొలగించాలని ప్లాన్ వేసింది. ఉదయ్‌కుమార్ కూడా తన భార్యకు విడాకులిచ్చి ఇద్దరూ కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయ్ కుమార్ ఆడవేషం ధరించి రాజును రాత్రి వేళ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లడానికి వాట్సప్‌లో మెసేజ్‌లు పంపించాడు. రాజు తిరస్కరించడంతో ఈ ప్రయత్నం విఫలమైంది. రాజు మత్తులో ఉండగా ఇంట్లోనే చంపాలని మరో కుట్ర పన్నారు. అనంతరం ఇంట్లోనే రెండు రోజుల పాటు మౌనిక భర్త రాజుకు ఆహారంలో నిద్ర మాత్రలు కలిపింది. ఆగస్టు 5వ తేదీన అర్ధరాత్రి రాజు నిద్రపోయిన తర్వాత ఉదయ్‌తోపాటు మల్లిఖార్జున్ అనే మరో వ్యక్తికి ఫోన్ చేసి పిలిపించింది. నిద్రలో ఉన్న రాజు కాళ్లను మౌనిక, మల్లిఖార్జున్ కదలకుండా గట్టిగా పట్టుకోగా, ఉదయ్ అతని ముఖంపై దిండుతో అదిమి ఊపిరిఆడకుండా చేసి హత్య చేశారు.

ఆ తర్వాత రాజు బైక్‌ను స్థానిక ఎస్సీ కాలనీలో ఉంచారు. ఉదయ్, మల్లికార్జున్‌లు మరో బైక్‌పై రాజు మృతదేహాన్ని తీసుకొచ్చి రాజు బైక్ ఉంచిన ప్రాంతంలో పడేసి వెళ్లిపోయారు. ఈ తర్వాత భర్త కనిపించడంలేదంటూ మోనిక కుటుంబసభ్యులకు ఫోన్ చేసి నాటకం మొదలెట్టింది. ఆగస్టు 7న ఉదయం స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మౌనిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసుపెట్టారు. సీసీ కెమెరాలు పరిశీలించగా అసలు గుట్టురట్టైంది. దీంతో ఉదయ్‌కుమార్, మల్లికార్జున్‌తోపాటు మోనికను అరెస్ట్ చేసి పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించగా నేరం అంగీకరించారు.



ఆదిలాబాద్ ల **79** వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రం లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో బాగంగా సమాచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శన స్టాల్ ను తిలకిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు అహ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ, ఎంఎల్ఏ లు తదితరులు

# కిష్త్వార్ మేఘ విస్ఫోటనం..

## 46 మంది మృతి.. 100 మందికి గాయాలు.. 200 మంది గల్లంతు

జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లోని చాషోటి ప్రాంతంలో మేఘాల విస్ఫోటనం భారీ విధ్వంసం సృష్టించింది. మచైల్ చండీ మాత ఆలయ తీర్థయాత్ర మార్గంలో ఈ విపత్తు సంభవించింది. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 46 మంది మరణించారు. అలాగే దాదాపు 200 మంది ఆచూకీ ఇంకా కనిపించడం లేదు.

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తరువాత ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో మేఘాల విస్ఫోటనం పెద్ద విపత్తును సృష్టించింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్‌లోని చషోటి ప్రాంతంలో మేఘాల విస్ఫోటనం కారణంగా సంభవించిన వరదలో 46 మంది మరణించారు. ఇందులో ఇద్దరు %జ×ాఖీ% జవాన్లు కూడా ఉన్నారు. దీనితో పాటు, 200 మంది తప్పిపోయినట్లు సమాచారం. కిష్త్వార్‌లో మేఘాల విస్ఫోటనం సంభవించింది. రెండు నిమిషాల్లోనే మచైల్ మాతా ఆలయ తీర్థయాత్ర మార్గంలో రాళ్ళు , శిథిలాల వరద వచ్చింది. ఎక్కడ ఉన్న వారు అక్కడే సమాధి అయ్యారు లేదా శిథిలాల కింద చిక్కుకున్నారు. ప్రజలు ఆలోచించడానికి, అర్థం చేసుకోవడానికి ఎటువంటి అవకాశం రాలేదు.

పోలీసు-పరిపాలన నిరంతరం సహాయక చర్యలు చేపడుతోంది. మచైల్ మాతా మందిరం సమీపంలోని అనేక మందిని విపత్తు నిర్వహణ బృందాలు రక్షించాయి. ఈ ప్రమాదంలో 100 మంది గాయపడ్డారు. వారిలో 37 మంది పరిస్థితి విషమంగా ఉంది. గాయపడిన వారిని కిష్త్వార్ జిల్లా ఆసుపత్రిలో చేర్పించారు. పద్దర్ ఉప జిల్లా ఆసుపత్రిలో దాదాపు 70 నుంచి 80 మంది చికిత్స పొందుతున్నారు. సంఘటన స్థలం నుంచి పెద్ద రాళ్ళు, కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించడానికి ఎక్స్కవేటర్ల యంత్రాల సహాయం తీసుకుంటున్నారు. ఈ ఆలయం 9500 అడుగుల ఎత్తులో ఉంది. మచైల్ మాతా ఆలయానికి వెళ్లే దారిలో చషోటి గ్రామంలో మధ్యాహ్నం ఈ విపత్తు సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో మచైల్ మాతా యాత్ర కోసం భారీ సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కిష్త్వార్ అదనపు ఎస్పీ ప్రదీప్ సింగ్ మాట్లాడుతూ.. ఇది చాలా దురదృష్టకర సంఘటన అని చెప్పారు. ఉదయం నుంచి మేము సహాయక చర్యలు చేపట్టామని చెప్పారు. ఇప్పటివరకు 45 మందికి పైగా మరణించారు. 100 మందికి పైగా గాయపడ్డారు. దాదాపు 200 మంది ఇప్పటికీ కనిపించడం లేదు. 9500 అడుగుల ఎత్తులో ఉన్న మచైల్ మాతా ఆలయానికి చేరుకోవడానికి భక్తులు మోటారు వాహనం ద్వారా మాత్రమే చషోటి గ్రామానికి చేరుకోవాలి. ఆ తర్వాత వారు 8.5 కి.మీ. కాలినడకన ప్రయాణించాలి. పరిపాలన శాఖ అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. సెర్చ్ లైట్లు, తాళ్లు, తవ్వకం సాధనాల రూపంలో సహాయ సామగ్రిని ముందుకు తీసుకెళు_న్నారు. ఈ విపత్తు ఎప్పుడు సంభవించింది? గురువారం మధ్యాహ్నం



12:25 గంటలకు మచైల్ మాతా మందిర్‌కు వెళ్లే దారిలో చషోటి గ్రామంలో ఈ విషాదం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో మచైల్ మాతా మందిర యాత్ర కోసం భారీ సంఖ్యలో ప్రజలు ఆ ప్రదేశంలో చేరుకున్నారు. జూలై 25న ప్రారంభమైన ఈ యాత్ర సెప్టెంబర్ 5న ముగియాల్సి ఉంది.

కిష్త్వార్ నగరానికి దాదాపు 90 కి.మీ దూరంలో ఉన్న చాషోటి గ్రామంలో మాత భక్తుల కోసం లంగర్ ఏర్పాటు చేశారు. ఈ విపత్తు లంగర్‌లోని కమ్యూనిటీ కిచెన్‌ను ఎక్కువగా ప్రభావితం చేసింది. మేఘావృతం కారణంగా, అకస్మాత్తుగా వరదలు సంభవించాయి. దుకాణాలు, భద్రతా పోస్టుతో సహా అనేక భవనాలు కొట్టుకుపోయాయి. ఆకస్మిక వరదల కారణంగా 16 నివాస గృహాలు, ప్రభుత్వ భవనాలు, మూడు దేవాలయాలు, నాలుగు విండ్‌మిల్లులు, 30 మీటర్ల పొడవైన వంతెన, డజనుకు పైగా వాహనాలు దెబ్బతిన్నాయి. కార్యక్రమాలను రద్దు చేసుకున్న ఒమర్ అబ్దుల్లా ఈ విషాదం తర్వాత జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా 15వ తేదీన జరగాల్సిన ఎట్ హోమ్ టీ పార్టీని రద్దు చేసుకున్నారు. దీనితో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఆయన రద్దు చేశారు. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం, సైన్యం, స్థానిక స్వచ్ఛంద సేవకులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నారు. సెర్చ్ లైట్లు, తాళ్లు, తవ్వకం సాధనాల రూపంలో సహాయ సామగ్రిని ముందుకు పంపుతున్నారు. పరిస్థితిపై అరా తీసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కిష్త్వార్‌లో జరిగిన మేఘాల విస్ఫోటనం ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విచారం వ్యక్తం చేశారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్, ముఖ్యమంత్రితో ఆయన మాట్లాడి, సాధ్యమైనంత సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. పరిపాలన సహాయమ కార్యకలాపాలను చేపడుతోంది. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. కిష్త్వార్ జిల్లాలో జరిగిన మేఘాల విస్ఫోటనం ఘటనపై లెఫ్టినెంట్ గవర్నర్, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు షా '%ఃశ%'లో తెలిపారు.

# ఘోర ప్రమాదం..

## ట్రక్కును ఢీకొట్టిన బస్సు.. 10మంది యాత్రికులు మృతి, 35మందికి సీరియస్



స్వాతంత్ర్య దినోత్సవం వేళ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బర్ధమాన్ జిల్లాలో ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో 10 మంది మరణించారు. చాలా మంది ప్రయాణికులు గాయపడ్డారు. రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును వేగంగా వచ్చిన ఒక ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. బస్సు ట్రక్కును వెనుక నుండి ఢీకొట్టడం ప్రయాణికులు చెల్లాచెదురయ్యారు.

స్వాతంత్ర్య దినోత్సవం వేళ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బర్ధమాన్ జిల్లాలో ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో 10 మంది మరణించారు. చాలా మంది ప్రయాణికులు గాయపడ్డారు.

రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును వేగంగా వచ్చిన ఒక ప్రైవేట్ బస్సు ఢీకొట్టింది. బస్సు ట్రక్కును వెనుక నుండి ఢీకొట్టడం ప్రయాణికులు చెల్లాచెదురయ్యారు. ఈ ప్రమాదం చాలా భయంకరంగా ఉండటంతో కొంతమంది ప్రయాణికులు అక్కడికక్కడే మరణించారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు స్పాట్‌కు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

ప్రమాదానికి గురైన యాత్రికులు బీహార్‌కు చెందినవారుగా గుర్తించారు. దక్షిణ 24 పరగణాలలోని గంగాసాగర్‌ను సందర్శించిన తర్వాత యాత్రికులు బీహార్‌లోని తూర్పు చంపారన్ జిల్లాలోని మోతీహారికి తిరిగి వస్తుండగా పుర్బా బర్ధమాన్ జిల్లాలోని ఫగుయ్‌పూర్ సమీపంలోని జాతీయ రహదారి -19 వద్ద ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు.

మృతుల్లో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నట్లుగా గుర్తించారు. ఆరుగురు పిల్లలు సహా గాయపడిన వారిని బుర్ద్వాన్ మెడికల్ కాలేజీ మరియు ఆసుపత్రిలో చేర్చినట్లు అధికారులు తెలిపారు."లగ్జరీ బస్సులో 45 మంది ఉన్నారు. వారి కుటుంబాలను సంప్రదించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని పోలీస్ అధికారి తెలిపారు. యాత్రికులు ఆగస్టు 8న మోతీహారి నుండి తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. వారు మొదట డియోఘర్‌ను సందర్శించి, తరువాత గంగాసాగర్‌కు వెళ్లినట్లు సమాచారం.

### గోల్డెన్ న్యూస్.. చౌక.. చౌక.! బంగారం కొనాల్సిన టైం వచ్చేసింది..

# తులం ఎంతంటే.?



చౌక.. చౌక.. గోల్డ్ రేట్స్ నేలచూపులు చూస్తున్నాయ్. గడిచిన నాలుగు రోజుల్లో భారీగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితుల బట్టి.. సుమారు రూ. 18 వేల మేరకు గోల్డ్ రేట్ తగ్గింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓసారి లుక్కేయండి.

గోల్డ్ లవర్స్‌కి.. మరీ ముఖ్యంగా మహిళలకు ఎగిరి గంతేసే వార్త.. గత కొద్దిరోజులుగా బంగారం నేలచూపులు చూస్తోంది. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులు, ట్రేడ్ వార్ దాదాపుగా ముగింపునకు రావడం.. అలాగే యూఎస్ ఎకనామిక్ డేటా , ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్, ఫెడరల్ రిజర్వు రేట్ లాంటివి గోల్డ్ రేట్స్‌ను ప్రభావితం చేస్తున్నాయ్.

గడిచిన నాలుగు రోజుల్లో 100 గ్రాముల ఏకంగా రూ. 18 వేల వరకు తగ్గింది. కృష్ణాష్టమి, వినాయక చవితి దగ్గర పడుతున్న తరుణంలో బంగారం కొనుగోలుదారులకు ఇది మంచి పరిణామం. ఇండిపెండెన్స్ డే సమయంలో బంగారం ధరలు స్థిరంగా కొనసాగుతుండగా.. అటు వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. గడిచిన రెండుల్లో సిల్వర్ రేట్స్ కేజీకి రూ. 1100 మేరకు పెరిగాయి. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్, సిల్వర్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..

దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,01,490 కాగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 93,040గా ఉంది. అటు ముంబైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,340 ఉండగా.. 22 క్యారెట్ల 10 గోల్డ్ ధర రూ. 92,890గా ఉంది. ఇక బెంగళూరు, చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,01,340గా.. 22 క్యారెట్ల 10 గోల్డ్ ధర రూ. 92,890గా కొనసాగుతోంది. అలాగే హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,01,340గా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ. 92,890గా ఉంది.

**సిల్వర్ రేట్స్ ఇలా..**

బంగారం ధరలు నేలచూపులు చూస్తుంటే.. వెండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కేజీపై వెండి ధర రూ. 1100 మేరకు పెరిగింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరులో కేజీ వెండి ధర రూ. 1,16,100గా ఉంది. అలాగే హైదరాబాద్, కేరళ, చెన్నైలో కిలో వెండి ధర రూ. 1,26,100గా కొనసాగుతోంది. కాగా, పైన పేర్కొన్న ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఎప్పటికప్పుడు లేటెస్ట్ గోల్డ్ రేట్స్ కోసం 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## వీటిలో పెట్టుబడులు పెడితే..
## అంతా భద్రం.. లేదంటే డబ్బు హుష్‌కాకి..

ద్రవ్యోల్బణం కాలక్రమేణా డబ్బు విలువను తగ్గిస్తుంది. ద్రవ్యోల్బణం కారణంగా 2050 నాటికి నేటి రూ. 1 కోటి విలువ కేవలం రూ. 29.53 లక్షలు అవుతుంది. ఇది జరగకుండా ఉండటానికి %ఠ్రాఖీ, చీూజ% వంటి ఐదు సురక్షితమైన పెట్టుబడులను ఎంపిక చేసుకోవాలి. ద్రవ్యోల్బణాన్ని అధిగమించడానికి మీ ఆర్థిక భవిష్యత్తును భద్రపరచడానికి వ్యూహాత్మక ఆర్థిక ప్రణాళిక వేసుకోవాలి. మరి ఆ ఐదు సురక్షితమైన పెట్టుబడులు ఏంటో ఈరోజు తెలుసుకుందాం.




పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (%ఠ్రాఖీ%): దీని వడ్డీ రేటు సంవత్సరానికి 7.10% ఉంటుంది. ప్రయోజనాలు విషయానికి వస్తే పన్ను రహిత వడ్డీ, 15 సంవత్సరాల లాక్-ఇన్, సెక్షన్ 80%జ% కింద రూ. 1.5 లక్షల వరకు తగ్గింపు. దీర్ఘకాలికంగా సురక్షితం, కాంపౌండింగ్ కారణంగా మంచి రాబడి.

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (%ఠ్రాఖీ%): దీని వడ్డీ రేటు సంవత్సరానికి 7.10% ఉంటుంది. ప్రయోజనాలు విషయానికి వస్తే పన్ను రహిత వడ్డీ, 15 సంవత్సరాల లాక్-ఇన్, సెక్షన్ 80%జ% కింద రూ. 1.5 లక్షల వరకు తగ్గింపు. దీర్ఘకాలికంగా సురక్షితం, కాంపౌండింగ్ కారణంగా మంచి రాబడి.

జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం (%చీూజ%): దీని వడ్డీ రేటు సంవత్సరానికి 7.7%గా ఉంది. ఇందులో ఇన్వెస్ట్మెంట్ చేస్తే ప్రభుత్వ హామీ, సెక్షన్ 80%జ% కింద పన్ను ప్రయోజనలు లభిస్తాయి. 5 సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిలో స్థిర వడ్డీ ఉంటుంది. దీంతో మీ డబ్బు సురక్షితంగా ఉంటుంది.




కిసాన్ వికాస్ పత్ర ఈ ఇన్వెస్ట్మెంట్ ద్వారా వడ్డీ రేటు సంవత్సరానికి 7.5% లభిస్తుంది. ఇది దాదాపు 115 నెలల్లో (సుమారు 9.5 సంవత్సరాలు) మీరు పెట్టుబడి పెట్టిన డబ్బును రెట్టింపు చేస్తుంది. సురక్షితమైనది. అలాగే గ్రామీణ, పట్టణ పెట్టుబడిదారులలో అనువైనది.

సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ఇందులో ఇన్వెస్ట్ చేసినవారికి సంవత్సరానికి 8.2% (త్రైమాసిక చెల్లింపులు) వడ్డీ రేటు ఉంటుంది. దీనిలో ప్రభుత్వ హామీ, సెక్షన్ 80%జ% కింద పన్ను మినహాయింపు, రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పరిమితి వంటి ప్రయోజనాలు ఉంటాయి. పదవీ విరమణ చేసిన వారికి, సీనియర్ సిటిజన్లకు అనువైనది. ఫిక్స్‌డ్ డిపాజిట్లు మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటే పెద్ద బ్యాంకుల్లో 6.6%%-%7%, సీనియర్ సిటిజన్లకు 7%%-%7.5% వడ్డీ రేట్లు ఉన్నాయి. కొన్ని చిన్న బ్యాంకులు 8%%-%8.25% వరకు ఆఫర్ చేస్తాయి. ఇది ఎంతో సురక్షితమైన, సులభమైన పెట్టుబడి ఎంపిక, కానీ వడ్డీ రేటుపై పన్ను ఉంటుంది.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారికి ఎస్‌బీఐ బంపర్ ఆఫర్..
## ఎలాంటి పూచికత్తు లేకుండానే రూ.4 లక్షల రుణం!

ఈ పథకం కింద వారికి రుణానికి ఎలాంటి ఆస్తి లేదా హామీని అందించాల్సిన అవసరం లేదు. అలాగే రుణం తీసుకోవడంపై వసూలు చేసే ప్రాసెసింగ్ రుసుమును కూడా పూర్తిగా రద్దు చేశారు. అంటే అగ్నివీర్స్ రుణం తీసుకోవడానికి ఎటువంటి అదనపు ఖర్చులను భరించాల్సిన అవసరం లేదు.. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్నివీర్లకు చాలా ప్రత్యేకమైన బహుమతిని అందించింది. ఇప్పుడు అగ్నివీర్ పథకం కింద సేవలందిస్తున్న అగ్నివీర్‌లు ఎటువంటి హామీ లేకుండా రూ.4 లక్షల వరకు వ్యక్తిగత రుణాన్ని పొందగలుగుతారు. కొన్ని సంవత్సరాలు సైన్యంలో సేవలందించడం ద్వారా దేశాన్ని రక్షించే యువతకు సాధికారత కల్పించే దిశలో ఈ అడుగు వేసింది.

ఈ పథకం కింద అగ్నివీర్స్ రుణానికి ఎలాంటి ఆస్తి లేదా హామీని అందించాల్సిన అవసరం లేదు. అలాగే రుణం తీసుకోవడంపై వసూలు చేసే ప్రాసెసింగ్ రుసుమును కూడా పూర్తిగా రద్దు చేశారు. అంటే అగ్నివీర్స్ రుణం తీసుకోవడానికి ఎటువంటి అదనపు ఖర్చులను భరించాల్సిన అవసరం లేదు.

ఈ పథకం %ూదీ×%లో సాలరీ అకౌంట్ ఉన్న అగ్నివీర్లకు మాత్రమే అని తెలిపింది. దీని కారణంగా అగ్నివీర్‌ల ఆదాయం, సర్వీస్ స్టేటస్ గురించి బ్యాంకు వద్ద ఇప్పటికే సమాచారం ఉంటుంది. ఇది రుణ ప్రక్రియను మరింత సులభతరం చేస్తుంది. వారి సేవా కాలంలో వారు రుణాన్ని హాయిగా తిరిగి చెల్లించవచ్చు.




**రక్షణ సిబ్బందికి ప్రత్యేక వడ్డీ రేటు:**

ఎస్‌బీఐ అగ్నివీరులకు మాత్రమే కాకుండా అన్ని రక్షణ సిబ్బందికి కూడా మరో పెద్ద ఉపశమనం ఇచ్చింది. 30 సెప్టెంబర్ 2025 వరకు అన్ని రక్షణ దళ సిబ్బందికి వ్యక్తిగత రుణాలపై కనీస వడ్డీ రేటు 10.50% మాత్రమే అందిస్తోంది. సాధారణంగా ఈ రేట్లు దీని కంటే ఎక్కువగా ఉంటాయి.అగ్ని వీరులకు పూర్తి మద్దతు ఉంటుంది: ఎస్‌బీఐ ఛైర్మన్ ఈ పథకాన్ని ప్రకటిస్తూ %ూదీ×% చైర్మన్ %జ.ూ%. శెట్టి మాట్లాడుతూ.. "దేశాన్ని రక్షించడానికి తమ జీవితాలను అంకితం చేసే యువత తమ భవిష్యత్తును రూపొందించుకోవడానికి మా పూర్తి మద్దతు ఉంటుంది. ఈ జీరో ప్రాసెసింగ్ ఫీజు కేవలం ప్రారంభం మాత్రమే. రాబోయే కాలంలో ప్రతి అడుగులోనూ మన హీరోలను బలోపేతం చేసే ఇలాంటి ఉత్పత్తులను మరిన్ని తీసుకువస్తాము." అని అన్నారు.

# వాణిజ్య లోటు పైపైకి..

### గత నెల 8 నెలల గరిష్ఠానికి చేరిక




న్యూఢిల్లీ: దేశంలో ఎగుమతులు, దిగుమతుల మధ్య వ్యత్యాసానికి సూచికగా ఉండే వాణిజ్య లోటు గత నెలలో ఏకంగా 8 నెలల గరిష్ఠాన్ని తాకింది. గురువారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారిక గణాంకాల ప్రకారం జూలైలో భారత వాణిజ్య లోటు 27.35 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గత ఏడాది నవంబర్ తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. నాడు 31.77 బిలియన్ డాలర్లుగా వాణిజ్య లోటు ఉన్నది. జూలైలో దేశంలోకి ఆయా దేశాల నుంచి వచ్చిన దిగుమతుల్లో.. మన దేశం నుంచి వివిధ దేశాలకు వెళ్లిన ఎగుమతులు దాదాపు సగానికే పరిమితమయ్యాయి మరి.

**ఇదీ సంగతి..**

దేశీయ ఎగుమతులు గత నెలలో 37.24 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. దీంతో గతంతో పోల్చితే 7.29 శాతం వృద్ధి కనిపిస్తున్నది. నిజానికి అంతకుముందు రెండు నెలలూ ఎగుమతులు పడిపోయాయి. అయితే జూలైలో పుంజుకున్నాయి. మరోవైపు దేశంలోకి దిగుమతుల విలువ 64.59 బిలియన్ డాలర్లుగా ఉన్నది. మునుపటితో చూస్తే 8.6 శాతం పెరిగింది. అందుకే వాణిజ్య లోటు ఇంతలా ఎగిసిందని మార్కెట్ నిపుణులు ప్రస్తుత పరిస్థితిని విశ్లేషిస్తున్నారు. కాగా, దేశంలో అన్ని రకాల వస్తూత్పత్తుల తయారీ పెరిగితే.. దిగుమతుల్ని తగ్గించుకోవచ్చని, తద్వారా విదేశీ మారకపు నిల్వలను కాపాడుకోవచ్చని అంటున్నారు. అలాగే ప్రస్తుతం అమెరికా టారిఫ్‌ల దృష్ట్యా ఆయా దేశాలకు ఎగుమతుల్ని పెంచుకోవడానికున్న అవకాశాలను అన్వేషించాలని కూడా కేంద్ర ప్రభుత్వానికి వారు సూచిస్తున్నారు. ఫలితంగా వాణిజ్య లోటును కట్టడి చేయవచ్చని, డాలర్ల రాకనూ పెంచుకోవచ్చని సలహా ఇస్తున్నారు.

**ఏప్రిల్-జూలైలో..**

ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి 4 నెలల్లో (ఏప్రిల్-జూలై) దేశ ఎగుమతులు 3.07 శాతం పెరిగి 149.2 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అయితే ఇదే సమయంలో దిగుమతులు 5.36 శాతం ఎగిసి 244.01 బిలియన్ డాలర్లుగా నమోదు కావడం గమనార్హం. దీంతో వాణిజ్య లోటు 94.81 బిలియన్ డాలర్లుగా ఉన్నది. కాగా, దేశ ఎగుమతుల ప్రోత్సాహానికి తీసుకోవాల్సిన చర్యలను త్వరలోనే ప్రకటిస్తామని ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్య కార్యదర్శి సునీల్ భరత్‌వాల్ అన్నారు.

**అమెరికాతో ఇలా..**

ఈ జూలైలో అమెరికాకు భారత్ నుంచి వెళ్లిన ఎగుమతుల్లో 19.94 శాతం వృద్ధి కనిపిస్తున్నది. గత నెల అగ్రరాజ్యానికి 8.01 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. అలాగే అమెరికా నుంచి మన దేశానికి దిగుమతులు 13.78 శాతం పెరిగి 4.55 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూలైలో అమెరికాకు భారత ఎగుమతులు 21.64 శాతం పెరిగి 33.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అమెరికా నుంచి దిగుమతులు 12.33 శాతం ఎక్కువై 17.41 బిలియన్ డాలర్లకు చేరాయి. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం మొదలు (ఏప్రిల్ నుంచి) అమెరికాకు భారత ఎగుమతులు నెలనెలా పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ నెల (ఆగస్టు) నుంచి పడిపోవచ్చన్న అంచనాలున్నాయి. అమెరికాలోకి దిగుమతయ్యే భారతీయ వస్తూత్పత్తులపై ట్రంప్ విధించిన సుంకాలే ఇందుకు కారణం. సెప్టెంబర్‌లో ఇవి మరింతగా క్షీణించే అవకాశాలూ కనిపిస్తున్నాయి. 50 శాతం టారిఫ్‌ల ప్రభావం ఉండనున్నది. దీంతో ఈ నెలాఖర్లో ఇరు దేశాల మధ్య జరిగే ఆరో విడుత వాణిజ్య చర్చలకు ప్రాధాన్యం ఏర్పడుతున్నది. చర్చలు ఫలిస్తే సుంకాల భారం తగ్గే అవకాశాలున్నాయి.

గత నెల జూలైలో దేశీయ ఇంజినీరింగ్ ఎగుమతుల విలువ 10.42 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 3.76 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

రత్నాలు-ఆభరణాల ఎగుమతులు 2.4 బిలియన్ డాలర్లు, ఔషధ రంగ ఎగుమతులు 2.7 బిలియన్ డాలర్లు, రసాయన ఎగుమతులు 2.46 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

పెట్రోలియం ఎగుమతులు గతంతో చూస్తే 25 శాతం పడిపోయి 4.34 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

దేశంలోకి ముడి చమురు దిగుమతులు 7.46 శాతం పెరిగి 15.57 బిలియన్ డాలర్లకు చేరాయి.

బంగారం దిగుమతులు సైతం 13.83 శాతం వృద్ధితో ఏడాది కిందటితో పోల్చితే 3.93 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

గత ఏడాది జూలైలో 30.60 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ సేవా రంగ ఎగుమతులు.. ఈ ఏడాది జూలైలో స్వల్పంగా పెరిగి 31.03 బిలియన్ డాలర్లకు చేరాయి.

దేశీయ సేవా రంగ దిగుమతులు గత నెల 15.40 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు అంచనా.

ఈ ఏడాది ఏప్రిల్-జూలైలో దేశ సేవా రంగ ఎగుమతులు 128.43 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఏడాది కిందట ఇదే వ్యవధిలో ఇవి 119.07 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

జూలైలో చైనాకు భారత్ నుంచి 1.34 బిలియన్ డాలర్ల ఎగుమతులు. ఏప్రిల్-జూలైలో 5.75 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

చైనా నుంచి దిగుమతులు గత నెల 10.91 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏప్రిల్-జూలైలో 40.65 బిలియన్ డాలర్లు.

యూఏఈ, బ్రిటన్, జర్మనీ, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఇటలీలకు భారత్ నుంచి పెరిగిన ఎగుమతులు. నెదర్లాండ్స్, సింగపూర్, సౌదీ అరేబియా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఫ్రాన్స్‌లకు ఎగుమతుల్లో తగ్గుదల.

యూఏఈ, రష్యా, ఇండోనేషియా, ఖతార్, తైవాన్‌ల నుంచి జూలైలో తగ్గిన దిగుమతులు. సౌదీ అరేబియా, సింగపూర్, దక్షిణ కొరియా, జపాన్, హాంకాంగ్, థాయిలాండ్ నుంచి దిగుమతుల్లో పెరుగుదల.

## ఏపీ రైతులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్.. వీటిపై 75 శాతం రాయితీ!

ఏపీ రాష్ట్రంలో వ్యవసాయంతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులు ఆదాయం పొందుతూ జీవనాన్ని సాగిస్తుంటారు. ఇక్కడి రైతులు పాడి పరిశ్రమపై ఎక్కువగా ఆధారపడి ఉంటారు. పాడి రైతుల కోసం ఏపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు అందిస్తోంది..

భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. వ్యవసాయంపై ఆధారపడి జీవించే రైతులు ఎక్కువ గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటుంది. అలాంటి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటి. ఈ రాష్ట్రంలో వ్యవసాయంతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా రైతులు ఆదాయం పొందుతూ జీవనాన్ని సాగిస్తుంటారు. ఇక్కడి రైతులు పాడి పరిశ్రమపై ఎక్కువగా ఆధారపడి ఉంటారు. పాడి రైతుల కోసం ఏపీ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు, ప్రోత్సాహకాలు అందిస్తోంది. వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఏపీ పశుసంవర్ధక శాఖ రాయితీతో కూడిన దాణా, గడ్డి విత్తనాలు, వ్యాక్సిన్లు అందిస్తోంది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది. ప్రభుత్వం రైతులకు త్వరలోనే రాయితీతో గడ్డి కోత యంత్రాలను అందించనుంది.




### ఇక 2 రోజులు అక్కర్లేదు.. కేవలం గంటల్లోనే క్లియర్..

# బ్యాంకింగ్ వ్యవస్థలో కీలక మార్పు!

ప్రస్తుతం చెక్ ట్రంకేషన్ సిస్టమ్ కింద చెక్కును ప్రాసెస్ చేయడానికి దాదాపు దాదాపు రెండు పని దినాలు పడుతుంది. కానీ ఆర్బీఐ ఇప్పుడు ఈ వ్యవస్థను బ్యాచ్ ప్రాసెసింగ్ నుండి రియలైజేషన్ తర్వాత సెటిల్‌మెంట్‌కు మారుస్తోంది..

: భారత రిజర్వ్ బ్యాంక్ దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో ఒక పెద్ద మార్పును ప్రకటించింది. ఇప్పుడు మీరు చెక్కు క్లియర్ కావడానికి రెండు రోజులు వేచి ఉండాల్సిన అవసరం లేదు. బదులుగా చెక్కు ప్రాసెస్ అవుతుంది. కొన్ని గంటల్లోనే మొత్తం ఖాతాకు బదిలీ చేస్తారు బ్యాంకు సిబ్బంది. చెక్ క్లియరింగ్ వేగాన్ని పెంచడం, ఇతర ఇబ్బందులను తగ్గించడం, అలాగే కస్టమర్లకు మెరుగైన అనుభవాన్ని అందించడం ఈ కొత్త వ్యవస్థ ఉద్దేశ్యం.

ప్రస్తుతం చెక్ ట్రంకేషన్ సిస్టవ్ కింద చెక్కును ప్రాసెస్ చేయడానికి దాదాపు దాదాపు రెండు పని దినాలు పడుతుంది. కానీ




ఆర్బీఐ ఇప్పుడు ఈ వ్యవస్థను బ్యాచ్ ప్రాసెసింగ్ నుండి రియలైజేషన్ తర్వాత సెటిల్‌మెంట్‌కు మారుస్తోంది.

## స్విమ్మర్ ఇంట్లో నాలుగోసారి దోపిడీ.. పద్మ శ్రీ, రాష్ట్రపతి అవార్డులు ఎత్తుకెళ్లారు..!



స్విమ్మింగ్ క్వీన్ బులా చౌదరీ ఇంట్లో దొంగలు పడ్డారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా ప్రభుత్వం అందజేసిన పలు అవార్డులను ఎత్తుకెళ్లారు. ఇంటి వెనక తలుపు పగలగొట్టిన దొంగలు నాలుగోసారి ఆమె ఇంట్లోకి చొరబడ్డారు. విలువైన వస్తువులతో పాటు పద్మ శ్రీ, రాష్ట్రపతి అవార్డులను తీసుకెళ్లిపోయారు. ఈతకొలనులో మెరిసి ఆమె సాధించిన పలు స్వర్ణ, రజత, కాంస్య పతకాలను కాజేశారు. ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కోల్‌కతాలో నివసించే బులా హుగ్లీ సమీపంలో ఉన్న హిండ్‌మోటార్‌లోని తమ పూర్వీకుల ఇంటికి తరచూ వెళ్తుంటుంది. అయితే.. శుక్రవారం ఆమెకు చెందిన ఇంట్లో దొంగతనం జరిగిందని సోదరుడు డొలాన్ చౌదరీ ఆమెకు చెప్పాడు. ఇప్పటికే మూడుసార్లు చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశాం. కొన్నిరోజులు ఇంటి సమీపంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వాళ్లు పట్టించుకోలేదు. తాజాగా మరోమారు దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసుల వైఫల్యంతోనే దొంగలు రెచ్చిపోతున్నారు అని డొలాన్, బులా ఆరోపించారు. దొంగతనం వార్త తెలియగానే నార్త్ ఉత్తరపర పోలీసులు బులా ఇంటికి చేరుకున్నారు.

**తొమ్మిదేళ్లకే జాతీయ స్థాయిలో**

స్విమ్మర్‌గా ఎన్నో రికార్డులు నెలకొల్పిన బులా 1970లో హుగ్లీలో జన్మించింది. చిన్న వయసు నుంచే ఈతపై ఆసక్తి పెంచుకున్న ఆమె తొమ్మిదేళ్లకే జాతీయ స్థాయిలో సత్తా చాటింది. ఆరు గోల్డ్ మెడల్స్ సాధించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. పన్నెండేళ్లు వచ్చే సరికి సీనియర్ లెవల్ పోటీలకు అర్హత సాధించింది బులా. ఈత కొలనులో చేప పిల్లలా దూసుకెళ్లే ఆమె 1982 కామన్‌వెల్త్ పోటీల్లో రీలే టీమ్‌కు ఎంపికైంది. 2005లో ఐదు ఖండాల్లోని సముద్రాల్లో ఈదిన బులా అరుదైన రికార్డు నెలకొల్పింది. ఆమె ప్రతిభకు పట్టం కడుతూ భారత ప్రభుత్వం అర్జున అవార్డు, పద్మ శ్రీతో పాటు రాష్ట్రపతి పురస్కారాన్ని అందజేసింది.

## అభిమానులకు గుడ్‌న్యూస్.. భారత్‌కు విచ్చేస్తున్న

# ఫుట్‌బాల్ మాంత్రికుడు..!



భారత్‌లోని క్రీడాభిమానులకు గుడ్‌న్యూస్. ఫుట్‌బాల్ మాంత్రికుడు క్రిస్టియానో రొనాల్డో త్వరలోనే ఇండియాకు వస్తున్నాడు. తన ఆటతో మన ప్రేక్షకులను అలరించేందుకు సిద్దమవుతున్నాడీ లెజెండ్. ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్ కోసం ఈ స్టార్ ఫార్వర్డ్ మనదేశం రానున్నాడు. శుక్రవారం ఆసియా ఫుట్‌బాల్ సంఘం లీగ్ డ్రాలను ప్రకటించింది.

మలేషియా రాజధాని కౌలాలంపూర్‌లోని ఏఎఫ్‌సీ హౌస్‌లో ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్ 2025-26 సీజన్ డ్రా తీశారు. రొనాల్డో సారథ్యం వహిస్తున్న అల్ నస్రీ క్లబ్ గ్రూప్ డీలో ఉంది. అదే గ్రూప్‌లో ఇండియన్ సూపర్ లీగ్‌కు చెందిన ఎఫ్‌సీ గోవా జట్టు కూడా ఉండడంతో ఈ వెటన్ ప్లేయర్ రాక అనివార్యం కానుంది.



గ్రూప్ డీలో ఎఫ్‌సీ గోవా, అల్ జవ్రా ఎఫ్‌సీ (ఇరాక్), ఎఫ్‌సీ ఇస్తిక్లోల్(తజకిస్థాన్) జట్లు ఉన్నాయి. రొనాల్డో కెప్టెన్సీలో అద్భుత విజయాలు సాధిస్తున్న అల్ నస్రీ క్లబ్ సౌదీ ప్రో లీగ్‌లో మూడో స్థానంతో ఈ లీగ్‌కు అర్హత సాధించింది. ఐఎస్ఎల్ 2024/25 లీగ్ సీజన్‌లో గోవా టీమ్ రెండో స్థానంలో నిలిచింది. మే నెలలో సూపర్ కప్‌లో విజేతగా నిలిచి ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది గోవా. అదే జోష్‌తో ఒమన్‌కు చెందిన అల్ సీబ్ జట్టును ఓడించి ఏఎఫ్‌సీ ఛాంపియన్స్ లీగ్‌లో ఆడే అవకాశం దక్కించుకుంది.

# జులపాల జుట్టుతో జట్టులోకి..

## సారథిగా 3 ఐసీసీ ట్రోఫీలు..



భారత క్రికెట్‌లో మహేంద్ర సింగ్ ధోనీ పేరు చిరస్మరణీయం. కెప్టెన్‌గా మహీ భాయ్ మరెవరికీ సాధ్యం కాని రికార్డులు నెలకొల్పాడు. కపిల్ దేవ్ తర్వాత టీమిండియాకు వన్డే వరల్డ్ కప్ అందించిన రెండో సారథిగా చరిత్రకెక్కాడు ధోనీ. అంతేకాదు తొలి ఎడిషన్ పొట్టి ప్రపంచకప్‌ను భారత జట్టుకు అందించి 'జయహో నాయకా' అనిపించుకున్నాడీ ఝార?ండ్ డైనమైట్. హెలిక్యాప్టర్ షాట్‌ను క్రికెట్‌కు పరిచయం చేసింది ఇతడే. ఐసీసీ ట్రోఫీల్లో మన జట్టు బలాన్ని చూపించిన తాలా.. సరిగ్గా ఐదేండ్ల క్రితం ఇదే రోజు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు.

తన హయాంలో జట్టుకు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన ధోనీ.. 2019లో తన కెరీర్ ముగించాడు. ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్ కప్ సెమీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓటమి తర్వాత ఈ క్షణంలో నా కెరీర్ ముగిసింది అని అభిమానులకు షాక్ ఇచ్చాడీ వెటరన్ ప్లేయర్. 1929 నుంచి నేను రిటైర్ అయినట్టుగా భావించండి అని ఒకే ఒక వ్యాఖ్యంలో ఆటకు వీడ్కోలు పలికాడీ దిగ్గజం. కివీస్ నిర్దేశించిన లక్ష్య ఛేదనలో జట్టును గెలిపించేందుకు శాయశక్తులా పోరాడాడు ధోనీ. అర్ధ శతకం బాదిన అతడు రవీంద్ర జడేజాతో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు.

అయితే.. మార్టిన్ గప్టిల్ విసిరిన మెరుపు త్రోకు రనౌట్‌గా వెనుదిరిగాడు. అంతే టీమిండియా ఓటమి ఖాయమైంది. అయ్యో.. టీమ్‌ను ఫైనల్ చేర్చలేకపోయాననే బాధతో ఆ క్షణమే అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా పలకాలని మనసులో డిసైడ్ అయ్యాడు మహీ భాయ్. ఈ విషయాన్ని 2020 ఆగస్టు 15న అధికారికంగా వెల్లడించాడు. ఓవైపు వికెట్ కీపర్‌గా.. మరోవైపు విధ్వంసక ఆటగాడిగా, ఏడో స్థానంలో ఫినిషర్‌గా ఇలా ఎన్నో బాధ్యతల్ని సమర్ధంగా నిర్వర్తించాడు ధోనీ. తన హెలిక్యాప్టర్ షాట్లతో అభిమానులను అలరించిన ఈ స్టార్ ఆటగాడు వన్డేల్లో 10,773, టెస్టుల్లో 4,876, టీ20ల్లో1,617 పరుగులు సాధించాడు.

**టికెట్ కలెక్టర్‌గా పని చేస్తూనే..**

ఝార?ండ్ నుంచి యావత్ భారతం గర్వించదగ్గ క్రికెటర్‌గా ఎదిగాడు ధోనీ. కుటుంబానికి అండగా ఉండేందుకు టికెట్ కలెక్టర్‌గా పని చేస్తూనే.. భారత సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు ధోనీ. జులపాల జుట్టుతో 2004లో బంగ్లాదేశ్‌పై వన్డే మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన అతడు.. ఏడాది తర్వాత టెస్టు మ్యాచ్ ఆడాడు. సుదీర్ఘ ఫార్మాట్ కంటే వన్డేలతోనే పేరు తెచ్చుకున్న ధోనీ శ్రీలంకపై (183), పాకిస్థాన్‌పై (148) సెంచరీలతో విరుచుకుపడడాన్ని అభిమానులు ఇప్పటికీ మర్చిపోలేరు.

టీమిండియా సారథిగా 2007లో బాధ్యతలు చేపట్టిన ధోనీ.. అదే ఏడాది భారత జట్టుకు తొలి టీ20 వరల్డ్ కప్ అందించాడు.

ఆపై సొంతగడ్డపై 2011లో వన్డే వరల్డ్ కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ సాధించి పెట్టాడు. ఐపీఎల్‌లోనూ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఐదు ట్రోఫీలు కట్టబెట్టిన నాయక శిఖరం ధోనీ. వయసు పైబడుతున్నా ఫ్రాంచైజీ కోసం మైదానంలోకి దిగుతున్న తాలా.. వచ్చే సీజన్‌లో ఆడడంపై సందిగ్ధత కొనసాగుతోంది.


## బ్లాక్ డ్రెస్సులో కుర్రకారుని పిచ్చెక్కిస్తున్న దిశా పటానీ



తన హాట్ గ్లామర్‌తో కుర్రకారును ఎప్పటికప్పుడు ఆకర్షిస్తూనే ఉండే హీరోయిన్‌లలో దిశా పటానీ ఒకరు. తన మూవీకి సంబంధించిన అప్‌డేట్‌లతో పాటు తన ఫొటోషూట్‌లను అభిమానులతో సోషల్ మీడియాలో అప్పుడప్పుడు పంచుకుంటుంది ఈ అమ్మడు. ఇవి చూసి ఫ్యాన్స్ పిచ్చెక్కిపోవడమే కాకుండా.. వైరల్ చేస్తుంటారు. ఇదిలావుంటే తాజాగా ఈ అమ్మడు బ్లాక్ డ్రెస్‌లో తాజాగా ఫొటోలను పంచుకుంది. ఈ డ్రెస్‌లో తన గ్లామరస్ పోజులతో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతోంది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలను మీరు కూడా చూసేయండి.

## కృష్ణావతారంపై సినిమా..

'అభయ్ చరణ్ ఫౌండేషన్', 'శ్రీజీ ఎంటర్‌టైన్‌మెంట్' సంయుక్తంగా ఒక చారిత్రక మహాకావ్యాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకుని ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక టైటిల్‌ను తాజాగా ప్రకటించారు. "శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా" పేరుతో అనిల్ వ్యాస్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుండగా.. ముకుంద్ పాండే కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహిస్తున్నారు. ఢిల్లీకి చెందిన సీనియర్ ప్రీచర్ 'జితామిత్ర ప్రభు శ్రీ' ఆశీస్సులతో ఈ నవ్య కావ్యం రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఇది 11-12వ శతాబ్దాల నాటి 'మహోబా' సాంస్కృతిక వైభవాన్ని, అలాగే భగవాన్ శ్రీ కృష్ణుడి దివ్యత్వాన్ని, ధీరత్వాన్ని, ఆధ్యాత్మిక ప్రభావాన్ని చూపించబోతుందని పేర్కొంది. చలన చిత్ర పరిశ్రమలో తొలిసారిగా శ్రీ కృష్ణుడిని ఒక



యుద్ధవీరుడి పాత్రలో చూపించబోయే సినిమా ఇది అని తెలిపింది. 'శ్రీ కృష్ణ అవతార్ ఇన్ మహోబా' ఒక పాన్ వరల్డ్ ప్రాజెక్ట్‌గా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతోందని పేర్కొంది. ప్రపంచస్థాయి టెక్నీషియన్లతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ఆధ్యాత్మికతను కలగలుపుతుందని ధీమా వ్యక్తం చేసింది. ఈ చిత్రంలోని నటీనటులు, సాంకేతిక బృందం, ఇతర వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని చెప్పింది.




## త్రివిక్రమ్‌తో కొత్త సినిమాను ప్రారంభించిన విక్టరీ వెంకటేశ్



'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్ బస్టర్ అందుకున్న నటుడు విక్టరీ వెంకటేశ్ చాలా రోజుల తర్వాత తన అప్‌కమింగ్ ప్రాజెక్ట్ గురించి అప్‌డేట్‌ని ఇచ్చాడు. తన తదుపరి చిత్రం దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నట్లు ప్రకటించాడు.

ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ ప్రాజెక్ట్ నేడు పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. వెంకటేశ్ సోదరుడు సురేష్ బాబు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. వెంకీ 77 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్‌ను మొదలుపెట్టబోతుండగా ప్రాజెక్ట్‌కి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. వెంకటేశ్ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి చిత్రాలకు త్రివిక్రమ్ మాటలు రాశారు. దర్శకుడయ్యాక ఆయన వెంకీతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ ఎందుకో ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. అయితే.. ఎట్టకేలకు వెంకీ, త్రివిక్రమ్‌ల కాంబినేషన్ సెట్ అవ్వడంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.

## హారర్ థ్రిల్లర్‌తో వస్తున్న బెల్లంకొండ..




బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'కిష్కిందపురి'. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకు కౌశిక్ పెగళ్ళపాటి దర్శకత్వం వహిస్తుండగా.. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఇటీవలే ఉండిపోవే నాతోనే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేయగా.. ఆకట్టుకుంటుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. సువర్ణమాయ రేడియో స్టేషన్.. ఆకాశవాణి తలుపులు తెరవబడ్డాయి డైలాగ్స్‌తో ఆకట్టుకున్న ఈ సినిమా టీజర్ హారర్ థ్రిల్లర్‌తో రాబోతున్నట్లు అర్థమవుతుంది.

PRINTED,PUBLISHED , OWNED BY **Dr. SHAIK ISLAMUDDIN** ,PRINTED AT ARUNODAYA NOTEBOOK MANUFACTURERS PRIVATE LIMITED, D.NO. 33-5-9, PAPAIAH STREET, SEETHA RAMA PURAM, VIJAYAWADA-520002, A.P. PUBLISHED FROM SJM COMMUNICATIONS PVT LTD NO. 601, ARLINGTON HEIGHTS, WHITE FIELDS ROAD, KONDAPUR HYDERABAD, TELANGANA STATE, INDIA – 500 084. P.H: 94414 22806 ,EMAIL: dr.islamuddin12@gmail.com , EDITOR: **Dr. SHAIK ISLAMUDDIN**